nipuna
Every Wednesday Free Supplement
05.
24 జూలై 2024
పేజీలు 8

### సోమ బృహత్

తెలంగాణకు చెందిన భారతీయ అమెరికన్ బాలుడు సోమ బృహత్ స్క్రిప్స్ నేషనల్ స్పెల్లింగ్ బి-2024 పోటీల్లో విజేతగా నిలిచాడు. 14 రౌండ్ల తర్వాత మే 29న జరిగిన ఫైనల్‌కు 8 మంది చేరుకున్నారు. ఫైనల్‌లో మొదట 30 పదాలకు 29కి సరైన సమాధానం చెప్పిన బృహత్ టై బ్రేకర్‌గా నిలిచాడు. అమెరికా ఈ స్పెల్లింగ్ బి పోటీలు 1925 నుంచి నిర్వహిస్తుంది. ఇప్పటి వరకు ఈ పోటీలో 29 మంది భారత సంతతికి చెందిన విద్యార్థులు విజేతలుగా నిలిచాడు. బృహత్ తండ్రి శ్రీనివాస్ నల్లగొండకు చెందినవారు.

# నాటి నిర్మాణ నైపుణ్యం.. నేటి వారసత్వానికి ఆదర్శం

**మనిషి తన మనస్సులో ఏర్పరచుకున్న గొప్ప చిహ్నానికి నిదర్శనమే వ్యక్తి నిర్మించుకున్న ఇల్లు. తను చేసే పనులు, చేతల ద్వారా జీవితాన్ని భౌతికంగా వాస్తవికతలోకి తీసుకొచ్చే ప్రయత్నంలో భాగంగా నిర్మించుకున్న ఇల్లు వ్యక్తి వ్యక్తిత్వాన్ని, అభిరుచులను తెలియజేస్తుంది. ఇది దేశానికి కూడా వర్తిస్తుంది.**

## భారతదేశ చారిత్రక సాంస్కృతిక వారసత్వ సంపద



**గ్రూప్-1 ప్రత్యేకం**

- దేశంలోని చారిత్రక కోటలు, స్మారక కట్టడాలు దేశ చరిత్ర, సంస్కృతి, వీరోచిత గాథలు వారసత్వ సంపదకు నిలువెత్తు సాక్ష్యాలుగా, మహోన్నతమైన దేశ చరిత్రకు, వారసత్వానికి ప్రతీకలుగా నిలుస్తున్నాయి.
- భారతదేశంలో నిర్మితమైన కోటలు, స్మారక కట్టడాల నిర్మాణ శైలి నాటి రూపకర్తల నైపుణ్యానికి నిదర్శనం. భారతదేశాన్ని పరిపాలించిన రాజులు తమ కోటలను కొండ శిఖరాగ్రాలపై, దట్టమైన అడవుల్లో, వాణిజ్య మార్గాల వెంట నిర్మింపజేయించుకున్నారు.
- కోటల నిర్మాణంలో ప్రజల రక్షణ, పరిపాలనా సౌలభ్యం వంటి అంశాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చేవారు. అంతేకాకుండా కోటలు, ఖిల్లాల నిర్మాణంలో వైవిధ్యమైన సామగ్రిని, సాంకేతికతను వినియోగించారు.
- కోటల నిర్మాణంలో నాటి సామాజిక, సాంస్కృతిక, రాజకీయ పరిస్థితులు ప్రతిబింబిస్తాయి. దక్షిణాదిలో కోటలను గ్రానైట్ రాళ్లలో నిర్మించగా, ఉత్తరాదిలో కొండరాళ్లతో నిర్మించారు.
- హరప్పా నాగరికతలో ఇటుకలతో కోటగోడలు, మురుగునీటి పారుదల వ్యవస్థను నిర్మించడం నగర, పట్టణ ప్రణాళికలో అధునాతన పద్ధతులను అనుసరించినట్లు చరిత్రకారులు గుర్తించారు.
- దేశంలోని చారిత్రక కట్టడాలు దేశ ప్రజలందరికీ ఒక అమూల్య సంపద. వీటిలో భావోద్వేగ, మత, ఆర్థిక, చరిత్రాత్మక అనుబంధం ఉంటుంది. పాశ్చాత్య దేశాల తరహాలో కాకుండా భారతదేశంలో ప్రాచీన కాలం నాటి హస్తకళా సంప్రదాయాలు చారిత్రక కట్టడాల్లో అంతర్గతంగా నేటికీ సజీవంగా కొనసాగుతుండటం ఒక గొప్ప పరిణామం.
- వాస్తు శిల్పం ఒక కళ. దీని ప్రక్రియలు అంతిమంగా ఒక భౌతిక, సౌందర్య అనుభూతిని కలిగిస్తాయి. ఒక మృదువైన ప్రక్రియగా ఇది సాంస్కృతిక, సామాజిక, ఆర్థిక, రాజకీయ స్ఫూర్తిదాయక అంశాలతో కూడిన విస్తృత ఆలోచనల శ్రేణిని ఒక విధాన తత్వశాస్త్రంగా ప్రతిబింబిస్తుంది. శాస్త్ర సాంకేతిక, ఇంజినీరింగ్ సంబంధిత నిరంతర ఆవిష్కరణల ద్వారా ఆవిర్భవించే వినూత్న సాంకేతిక నైపుణ్యాన్ని వాస్తు శిల్ప ప్రక్రియ ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుంటూనే ఉంటుంది.
- దేశంలో ప్రాచీన మధ్యయుగం ఆధునిక యుగంలో నిర్మితమైన కట్టడాలు భారతదేశ వారసత్వ సంపదకు ప్రతిబింబం. ప్రపంచ సాంస్కృతిక, సహజ వారసత్వ పరిరక్షణకు సంబంధించి 1972లో జరిగిన యునెస్కో జనరల్ కాన్ఫరెన్స్ ఆమోదించిన అంతర్జాతీయ ఒప్పందం ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా 750కి పైగా సాంస్కృతిక, వారసత్వ కట్టడాలను, నిర్మాణాలను, ప్రదేశాలను గుర్తించారు. ప్రపంచ వారసత్వ సంపదను పరిరక్షించడం అంతర్జాతీయ సమాజ ప్రధాన విధి అని యునెస్కో పేర్కొంది.
- భారతదేశానికి సంబంధించి యునెస్కో 42 నిర్మాణాలు, కట్టడాలు, ప్రాంతాలు, ఆస్తులను ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తించింది.
- హరప్పా నాగరికతకు దక్షిణ కేంద్రంగా ఉన్న ధోలవీర (గుజరాత్). ఇది క్రీ.పూ. 3000 సంవత్సరాల నుంచి క్రీ.పూ. 1500 సంవత్సరాల వరకు మానవ ఆవాసంగా కొనసాగిన ఒక పటిష్టమైన నగరం. దీనిలోని ఒక అధునాతన నీటి నిర్వహణ వ్యవస్థ ప్రతికూల వాతావరణంలో జీవిస్తూ అభివృద్ధి చెందిన ప్రజల జీవన విధానాన్ని తెలియజేస్తుంది.
- ఈ ప్రాంతంలో లభించిన రాగి, రాయి, రంగురాళ్ల ఆభరణాలు, టెర్రాకోట బొమ్మలు, బంగారం, దంతాలతో తయారు చేసిన వివిధ రకాల కళాఖండాలు నాటి సమాజ సంస్కృతి, కళాత్మక, సాంకేతిక విజయాలను తెలుపుతున్నాయి.
- ఎల్లోరా గుహలు ప్రాచీన భారతదేశ నాగరికతకు నిదర్శనంగా ఉన్నాయి. ఎల్లోరా గుహల సముదాయం హిందూ, బౌద్ధ, జైన మతాలు పరమత సహనానికి ప్రతిబింబంగా కొనసాగిన తీరును వివరించడంతో పాటు ఒక ప్రత్యేకమైన కళాత్మక సృష్టి, సాంకేతిక నైపుణ్యానికి ప్రతీకలుగా కనిపిస్తున్నాయి. ఎలిఫెంటా గుహల్లో ఉన్న ఎత్తయిన శిల్పాల్లో భారతీయ కళ ఉట్టిపడుతుంది.
- కర్ణాటకలోని పట్టడకల్ నిర్మాణాలు చాళుక్య రాజవంశం ఉత్తర, దక్షిణ భారతదేశం నిర్మాణాల మిశ్రమం సాధించిన పరిశీలనాత్మక కళను ప్రతిబింబిస్తాయి. దీనిలోని విరూపాక్ష దేవాలయం ప్రత్యేకమైన నిర్మాణాన్ని సంతరించుకుంది. పల్లవ రాజులు నిర్మించిన మహాబలిపురంలోని స్మారక చిహ్నాల సమూహం 7వ, 8వ శతాబ్దాల్లో కోరమండల్ తీరం వెంట రాతితో చెక్కిన ముఖ్యంగా రథాల రూపంలో ఉన్న దేవాలయాలు, గుహ అభయారణ్యాలు (మండపాలు), గంగావతరణం వంటి భారీ శిల్పాలు శివునికి సంబంధించిన మహిమకు ప్రతీక అని చరిత్రకారులు పేర్కొన్నారు.
- 11వ, 12వ శతాబ్దంలో చోళ రాజులు నిర్మించిన తంజావూరులోని బృహదీశ్వర ఆలయం, దారాసురంలోని ఐరావతేశ్వర ఆలయం (24 మీటర్ల శివుడి రాతి విగ్రహం) వాస్తుశిల్పం, శిల్పం, రంగులు, కంచు మూసలు చోళులు అందించిన వారసత్వ సంపదకు నిదర్శనం.
- తెలంగాణలోని రామప్ప ఆలయం (రుద్రేశ్వర ఆలయం) ప్రధానంగా శివాలయం. ఈ ఇసుక రాయి ఆలయ నిర్మాణంలో నీటిపై తేలియాడే ఇటుకలతో మెట్ల టవర్‌ను, గ్రానైట్, డోలరైట్‌తో అలంకరించిన స్తంభాలు, కళాత్మకతతో కూడిన నాణ్యత కలిగిన ఆలయ శిల్పాలు ప్రాంతీయ నృత్య రీతులను, కాకతీయ సంస్కృతిని వివరిస్తాయి.
- భారత ఉపఖండంలో అత్యంత పురాతన విశ్వవిద్యాలయంగా గుర్తింపు పొందిన నలంద విశ్వవిద్యాలయంలోని 800 సంవత్సరాల పాటు నిరంతర విద్యాలయంగా కొనసాగింది. నలంద మహావిహారం (నివాసాలు, విద్యాభవనాలు) పుణ్యక్షేత్రాల్లో గార, రాయి లోహంతో రూపొందించిన అనేక కళాకృతులు ఉన్నాయి.
- సాంచీలో ఉన్న బౌద్ధ స్మారక చిహ్నాల సమూహం (ఏకశిలా స్తంభాలు, రాజభవనాలు, దేవాలయాలు, మఠాలు) ప్రాచీన భారతదేశ కళాత్మక నైపుణ్యానికి వారసత్వ సంపదకు నిదర్శనాలు.
- ముంబైలోని విక్టోరియా టెర్మినస్ స్టేషన్‌గా పిలిచే ఛత్రపతి శివాజీ టెర్మినస్ దేశంలో విక్టోరియన్ గోథిక్ పునరుద్ధరణ వాస్తు శిల్పానికి అద్భుతమైన ఉదాహరణ. ఇది భారతీయ సంప్రదాయ వాస్తుశిల్పం నుంచి ఉద్భవించిన ఇతివృత్తాలతో మిళితం అయింది. భారతీయ, బ్రిటిష్ సంస్కృతుల మిశ్రమం ఈ నిర్మాణంలో కనిపిస్తుంది.
- 13వ శతాబ్దం ప్రారంభంలో ఢిల్లీకి దక్షిణాన నిర్మించిన కుతుబ్ మినార్ ఎర్రరాతి గోపురం ఎత్తు 72.5.మీ.. ఇది ఒక అద్భుతమైన కళాఖండం. ఇండో ఇస్లాం మిశ్రమ సంస్కృతితో నిర్మించిన అలయ్ దర్వాజ మధ్యయుగం నాటి వారసత్వ సంపదకు నిదర్శనం.
- ఢిల్లీలోని ఎర్రకోటను మొఘల్ నిర్మాణ సృజనాత్మకతకు అత్యున్నత స్థాయి ప్రతీకగా భావిస్తారు. ఆగ్రాలోని తెల్లని పాలరాయితో నిర్మించిన తాజ్‌మహల్ దేశంలో ముస్లిం కళకు ప్రతీక. 1570లో ఢిల్లీలో నిర్మించిన హుమాయూన్ సమాధి భారత ఉపఖండంలో మొదటి ఉద్యాన సమాధిగా గుర్తింపు పొందింది. ఈ నిర్మాణం తాజ్‌మహల్‌తో సహా అనేక ప్రధాన నిర్మాణాలకు ప్రేరణగా నిలిచింది. అక్బర్ నిర్మించిన ఫతేపూర్ సిక్రిలో జామామసీదు, స్మారక చిహ్నాలు, దేవాలయాల సమూహం మతసామరస్యానికి ప్రతీక.
- చంపానేర్ పావ్‌గఢ్ పురావస్తు ఉద్యానవనంలో చారిత్రక, సజీవ సాంస్కృతిక వారసత్వ ప్రదేశాలు అనేకం ఉన్నాయి. దీనిలో చరిత్ర పూర్వ (చాల్కోలిథిక్) ప్రదేశాలు, పూర్వ హిందూ రాజధాని కోట, 16వ శతాబ్దపు గుజరాత్ రాజధాని అవశేషాలు ఉన్నాయి.
- రాజస్థాన్‌లో చితోర్‌గఢ్, కుంభల్‌గఢ్, సవాయి మాధోపూర్, ఝలావర్, జైపూర్, జై సల్మేర్ కోటలున్నాయి. 20 కి.మీ. వరకు ఉన్న కోటల పరిశీలనాత్మక వాస్తు శిల్పం 8వ శతాబ్దం నుంచి 18వ శతాబ్దం వరకు ఈ ప్రాంతంలో వర్ధిల్లిన రాజపుత్ర, రాచరిక రాజ్యాల శక్తి సామర్థ్యాలకు సజీవ సాక్ష్యంగా ఉంది.
- జైపూర్ నగరం వేద వాస్తు శిల్పాన్ని అనుసరించి గ్రిడ్ ప్రణాళిక ప్రకారం నిర్మితమైంది. ఈ నగరంలో చౌపర్లు అని పిలిచే పెద్ద బహిరంగ చతురస్రాలు కనిపిస్తాయి. ప్రధాన నదుల వెంట నిర్మించిన మార్కెట్లు, షాపులు, నివాసాలు, దేవాలయాలు ఒకే రీతిలో కనిపిస్తాయి. పట్టణ ప్రణాళిక పురాతన హిందూ మొఘలులతో పాటు పాశ్చాత్య సంస్కృతుల నిర్మాణ శైలిని ప్రతిబింబిస్తుంది.
- మధ్య భారత పీఠభూమికి దక్షిణాన, వింధ్య పర్వతాల దిగువన భీంబెట్కా రాక్ షెల్టర్లు ఉన్నాయి. దట్టమైన అడవుల్లో సహజ రాతితో ఏర్పడిన ఐదు సమూహాలపై వేసిన చిత్రాలు కనిపిస్తాయి. పొరుగు రాజ్యాల నుంచి భిన్నమైన గుర్తింపును సృష్టించడానికి సమకాలీన ఆలయ లక్షణాలను ఎంచుకొని హొయసల శైలిలో రూపొందించారు. బంగాళాఖాతం ఒడ్డున కోణార్క్ వద్ద ఉన్న ఆలయం సూర్యదేవుడి రథానికి ప్రతీక.
- గ్రేట్ హిమాలయన్ నేషనల్ పార్క్ కజిరంగా నేషనల్ పార్క్, కంచన్‌జంగా నేషనల్ పార్క్, పశ్చిమ కనుమలు, నందాదేవి పర్వతం, వ్యాలీ ఆఫ్ ఫ్లవర్స్ నేషనల్ పార్క్, సుందర్బన్స్ నేషనల్ పార్క్ వంటివి ప్రపంచ వారసత్వ జాబితాలో చేరడం భారతదేశ వారసత్వ సంపద గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పినట్లయ్యింది.

**నూతనకంటి వెంకట్**
పోటీ పరీక్షల నిపుణులు
ఆర్గనైజింగ్ సెక్రటరీ
గ్రూప్-1 అధికారుల సంఘం
9849186827



## 'హెచ్‌డీఎఫ్‌సీ' స్కాలర్‌షిప్

**ఒకటో తరగతి నుంచి పీజీ చదివే విద్యార్థులకు ఆర్థిక చేయూతనిచ్చేందుకు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 'పరివర్తన్స్ ఎడ్యుకేషనల్ క్రైసిస్ స్కాలర్‌షిప్ సపోర్ట్ ప్రోగ్రామ్' నోటిఫికేషన్‌ను విడుదల చేసింది.**

- ప్రోగ్రామ్: హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ - 'పరివర్తన్స్ ఎడ్యుకేషనల్ క్రైసిస్ స్కాలర్‌షిప్ సపోర్ట్' - (2024-25)

ఎవరు అర్హులు ?

- 1వ తరగతి నుంచి 12వ తరగతి, డిప్లొమా, ఐటీఐ, పాలిటెక్నిక్, యూజీ, పీజీ (జనరల్/ప్రొఫెషనల్) కోర్సులు చదువుతున్నవారు.




- ప్రస్తుతం చదువుతున్న తరగతి కంటే ముందు తరగతిలో కనీసం 55 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలి. కుటుంబ వార్షికాదాయం రూ.2.5 లక్షలు మించరాదు.

స్కాలర్‌షిప్

- 1- 6వ తరగతి చదివేవారికి రూ.15 వేలు.
- 7- 12వ తరగతి, డిప్లొమా, ఐటీఐ, పాలిటెక్నిక్ చదివేవారికి రూ. 18వేలు ఇస్తారు
- జనరల్ డిగ్రీ చదువుతున్నవారికి రూ.30 వేలు, ప్రొఫెషనల్ డిగ్రీ చదివేవారికి రూ.50 వేలు.
- జనరల్ పీజీ కోర్సులకు రూ. 35 వేలు, ప్రొఫెషనల్ పీజీ కోర్సులు చేసేవారికి రూ.75 వేలు ఇస్తారు.

**దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
**చివరితేదీ:** సెప్టెంబర్ 4
**వెబ్‌సైట్:** https://www.hdfcbankecss.com/
**పూర్తి వివరాల కోసం కింది చిరునామాలో సంప్రదించవచ్చు**
hdfcbankecss@buddy4study.com
GF, Shop No 3 to 6, Office No 104 to 106, Siddhi Aura, Nityanand Nagar Andheri East Mumbai - 400069
**ఫోన్:** 011-430-92248 (Ext- 116) (Monday to Friday - 10:00AM to 6PM)